www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
25 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com




## బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందె బాబయ్య, సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు అన్నారు.

2



## బోడుప్పల్ లో గంజాయి కలకలం

- గంజాయి మత్తులో వినాయక లడ్డు చోరీ చేసిన యువకులు..
- వాట్సప్ స్టేటస్ ద్వారా గుర్తించిన స్థానికులు
- పోలీసులకు అప్పగించిన కలనివాసులు.

4



## మోడల్ మున్సిపాలిటీగా బొల్లారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 6 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

4



# నీలం మధుకు దళిత సంఘాల మద్దతు

- పటాన్ చెరు టికెట్ నీలం మధుకు కేటాయించాలి
- అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ
- రాళ్ళకత్వలో ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి వినతి

**పటాన్ చెరు-విశాలభారతి :**

నీలం మధు ముదిరాజ్ కు దళిత సంఘాలు మద్దతు తెలిపారు. పటాన్ చెరు టికెట్ పై ముఖ్య మంత్రి కేసీఆర్ పునరాలోచించి నీలం మధుకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామంలోని మల్లన్న గుడి నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు వినతి పత్రం సమర్పించారు అంబేద్కర్ ఆశయ సాధనకు అడుగులేస్తున్న నీలం మధుకే తమ మద్దతు ఉంటుందని దళిత సంఘాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ అంబేద్కర్ సిద్ధాంతాలను భావి తరాలకు తెలియచేసే ఉద్దేశ్యంతో నీలం మధు గ్రామ గ్రామన అంబేద్కర్ విగ్రహాల స్థాపనకు కృషి చేస్తున్నాడన్నారు. రాళ్లకత్వ గ్రామంలో నీలం మధు సహకారంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గమైన ముదిరాజ్ లకు ఒక్క టిక్కెట్ కేటాయించకపోవడం సరికాదన్నారు. పటాన్ చెరు ఎమ్మెల్యే టిక్కెట్ పై ముఖ్యమంత్రి కేసీఆర్ మరొక సారి పునరాలోచించుకుని బహుజన నాయకుడు నీలం మధును బీఆర్ఎస్ పటాన్ చెరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు.

తామంతా నీలం మధుకు మద్దతుగా కదిలి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. కేసీఆర్ టిక్కెట్ ఇవ్వని పక్షంలో బహుజన సంఘాల అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ ను బరిలో దించి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తుడుం శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ, గుమ్మడిదల మండల అధ్యక్షులు రమేష్, స్థానిక ఉప సర్పంచ్ గణేష్, గ్రామ దళిత సంఘం అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి జాంగిర్, దళిత సంఘం నాయకులు వినోద్, యాదగిరి, నవీన్, ప్రశాంత్, స్వామి, ప్రకాశ్, శివ, లక్ష్మణ్, పెంటయ్య, రమేష్, మహిళా నాయకులు రాజమ్మ, పెంటమ్మ, దుర్గమ్మ, మంజుల, మమత, స్వప్న, దళిత సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ అభయ హస్తం

గెలుపే లక్ష్యంగా నేడు షాద్ నగర్ అసెంబ్లీలో ఇంటింటి ప్రచారంకు శ్రీకారం.

2

## పారిశుధ్యంపై ఎందుకింత నిర్లక్ష్యం?

- కుంట్లూర్22వ వార్డు యువకుల ఆగ్రహం
- వెంటనే కాలనీలో చెత్తను తొలగించాలని డిమాండ్



**పెద్ద అంబర్‌పేట, విశాల భారతి:** ఒక వైపు కురుస్తున్న వర్షాలు, అస్తవ్యస్తమైన మ్యాన్‌హోల్స్‌తో పాటు.. లోపిస్తున్న పారిశుధ్యంతో పెద్ద అంబర్‌మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామం 22వ వార్డులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో పాటు కమ్యూనిటీ హాల్ ఎదుట రోడ్డుపై మ్యాన్‌హోల్

..మిగతా | 2 | లో

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక
GREATER HYDERABAD
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
సోమవారం, 25 సెప్టెంబర్ 2023
హైదరాబాద్




# ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ అభయ హస్తం

**గెలుపే లక్ష్యంగా నేడు షాద్ నగర్ అసెంబ్లీలో ఇంటింటి ప్రచారంకు శ్రీకారం.**

**షాద్ నగర్,విశాలభారతి:** అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ గేరు మార్చింది. తాము అధికారంలోకి వస్తే ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభయహస్తం పేరిట ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఆ పథకాలకు సంబంధించిన క్యాంపెయిన్ ప్రారంభించింది. అందులో భాగంగా షాద్ నగర్ లో 6 గ్యారెంటీ పథకాలపై సోమవారం నుంచి ఇంటింటా ప్రచారం మొదలుపెట్టబోతున్నమని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఇందుకోసం షాద్ నగర్ నియోజక వర్గంలో అన్ని గ్రామాల బాటపట్టేందుకు సోమవారం ఉదయం ముహూర్తం పెట్టినట్టు శంకర్ తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రేపు ఉదయం పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఇంటింటికి పథకాల ప్రచారాన్ని మొదలు పెట్టబోతున్నట్లు తెలిపారు. ఒక్కరోజులోనే అన్ని గ్రామాల్లో ఏకకాలంలో ఇంటింటికి కాంగ్రెస్ పథకాలను వివరించేందుకు ప్రణాళిక సిద్ధమైందని సుమారు 500 వాహనాలతో ఇంటింటి ప్రచారం కనివిని ఎరుగని రీతిలో ఏర్పాటు చేయబోతున్నట్టు శంకర్ ప్రకటించారు. మహిళలకు ప్రతీ నెల రూ.2,500, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కు గ్యాస్ సిలిండర్, రైతులకు ఏటా రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, పంటకు రూ.500 బోనస్, ప్రతీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇళ్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షల సాయం, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని తెలిపారు. నెలకు రూ.4 వేల పింఛన్, రూ.10 లక్షల ఆరోగ్యబీమా, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లు నెలకొల్పుతామని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని, ఈసారి తమకు అధికారం ఇస్తే తప్పనిసరిగా హామీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి

**టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్.**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ తెచ్చిన పార్టీ అని నమ్మి బిఆర్ఎస్ కు రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రం ఆగమాగమైందని, ఈ దఫా తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశమిచ్చి గెలిపించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వీర్లపల్లి శంకర్ కోరారు. ఆదివారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు దాదాపు 45 మంది కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ఆధ్వర్యంలో వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అవకాశం ఇస్తే కనివిని ఎరుగని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.పార్టీలో చేరిన వారిలో వీరేష్, శివకుమార్, శ్రీను, రమేష్, మహేందర్, మహేష్, జగదీష్, శ్రీకాంత్, భాస్కర్, శ్రీకాంత్, మహేష్, కుమార్, రజినీకాంత్, శివ, విజయ్, ఉదయ్, మహేష్, కుమార్, వంశీ, చింటూ, విష్ణు, భరత్, సందీప్, అరవింద్, వంశీ, కిరణ్ ,శివశంకర్, సుదర్శన్, సురేష్, కుమార్, అనిల్, కుమార్, సందీప్, ప్రశాంత్, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావులపెంటయ్య, భాస్కర్ గౌడ్, నాని, అర్జున్ లక్ష్మణ్, శ్రీనాథ్, నరసింహ, యాదయ్య, తదితరులు ఉన్నారు.

# పారిశుధ్యంపై ఎందుకింత నిర్లక్ష్యం?

- **కుంట్లూర్22వ వార్డు యువకుల ఆగ్రహం**
- **వెంటనే కాలనీలో చెత్తను తొలగించాలని డిమాండ్**





**పెద్ద అంబర్‌పేట, విశాల భారతి:** ఒక వైపు కురుస్తున్న వర్షాలు, అస్తవ్యస్తమైన మ్యాన్‌హోల్స్‌తో పాటు.. లోపిస్తున్న పారిశుధ్యంతో పెద్ద అంబర్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు గ్రామం 22వ వార్డులో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో పాటు కమ్యూనిటీ హాల్ ఎదుట రోడ్డుపై మ్యాన్‌హోల్ పక్కన గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారిందని కాలనీ యువకులు గత 3 రోజుల క్రితమే ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ వార్డులోని కమ్యూనిటీ హాల్ వద్ద కాలనీ వాసులు వినాయక మండపాన్ని ఏర్పాటు చేశామని, అక్కడ ముగ్గుల పోటీలు నిర్వహించుకుందామంటే మండపం ముందు మ్యాన్‌హోల్ శిథిలావస్థకు చేరడంతో పాటు పక్కనే సీసీ రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారిందన్నారు. అంతేకాకుండా మండపం సమీపంలో చెత్తా చెదారం పేరుకుపోయిందని వాపోయారు. మున్సిపల్‌సిబ్బంది, అధికారులకు విషయం తెలిపినా.. పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. ఇప్పటికైనా వార్డు కౌన్సిలర్‌హరిశంకర్‌వెంటనే స్పందించి మ్యాన్ హోల్ పక్కన ఏర్పడిన గుంతను పూడ్చడంతో పాటు చెత్తను తొలగించేలా చూడాలని కోరుతున్నారు. కౌన్సిలర్‌కూడా స్పందించకుంటే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**బీజేపీలో చేరిన చింతకుంట తాండ,గోవుల బండ తాండ యువత,మహిళలు.**



**షాద్ నగర్,విశాలభారతి:** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న రాష్ట్రప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గరపడ్డాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి,అందె బాబయ్య, సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం చౌదరిగూడ మండలం చింతకుంటతాండ, గోవులబండ తాండల నుండి యువకులు, మహిళలు బీజేపీపార్టీలో చేరారు.ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి, కందూరి మనోహర్ రెడ్డి లు హాజరై వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతిపాలన కొనసాగుతుందని, కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు చాలా దగ్గరలోనే ఉందని అన్నారు. ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చక అన్ని వర్గాల వారికి ఉచిత హామీలతో మోసం చేస్తూ కాలం గడుపుతున్న భారాసా రాష్ట్ర ప్రభుత్వాన్ని సాగానంపాలంటే మనమందరం ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుదామని అన్నారు. ప్రతి ఇంటికి కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లి ప్రజలకు వివరించి సద్వినియోగ పర్చుకునే విదగా వివరించాలని కోరారు. బిజెపి నాయకులు లష్కర్ నాయక్, విఠల్ నాయక్, ముర్షద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చలర్ ల రాష్ట్ర అధ్యక్షులుగా కోర్ర ఈశ్వర్ లాల్

**ఓయూ,విశాలభారతి:**గెస్ట్ లెక్చరర్ల సమావేశంలో డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న 1300 మంది గేస్ట్ లెక్చలర్ల తరఫున సమస్యలపై నిజాయితీగా , అంకిత భావంతో నిబద్ధతతో పోరాడే నాయకులను, అందర్నీ కలుపుకుపోయే వ్యక్తిత్వం ఉన్న వారితో ఐక్యమత్యంతో సమస్యలపై పోరాడే వారు హైదరాబాద్ లో ఇటీవలే సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.



ఈ కార్యవర్గంలో ఉస్మానియా విద్యార్థి ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పంచాయతీ సెక్రెటరీ ఉద్యోగాన్ని వదులుకున్న నిక్కార్సైన ఉద్యమకారుడు, గిరిజన జాతి సమస్యలపై పోరాడే వ్యక్తి కాంట్రాక్టు ,ప్రైవేట్ ఉద్యోగిగా అనేక సంఘాల్లో పనిచేసిన ఓయూ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్లో రీసెర్చ్ స్కాలర్ మరియు ప్రస్తుతం నాగర్ కర్నూలు జిల్లా కొండనాగుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ గా పనిచేస్తున్న కోర్ర ఈశ్వర్ లాల్ ని గేస్ట్ లెక్చలర్లు రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిగ్రీ కాలేజ్ గెస్ట్ లెక్చరర్స్ పంచ లక్ష్య డిమాండ్ లు డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ కు సమాన పనికి సమాన వేతనం తో పాటు,12 నెలల కు కన్సాలిడేట్ ఇవ్వాలి,డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీలందరినీ ఆటో రెన్యువల్ చేయాలని,డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీలను కాంట్రాక్టు ఎంప్లాయిస్/PTL లుగా కన్వర్ట్ చేయాలి. లేదా రెగ్యులర్ చేయాలని, ట్రాన్స్ఫర్/ప్రమోషన్ తో డిస్టర్బ్ అయినా, అయ్యే గేస్ట్ ఫ్యాకల్టీలను రీ లోకేట్ చేయాలని,యూజీసీ నిబంధనల ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ బేసిక్ పేను గెస్ట్ లెక్చలర్స్ కు ఇవ్వాలని అయిన డిమాండ్ చేశారు.వీటి సాధన కోసమే పోరాటం, ఉద్యమం కాలేజీ స్థాయి నుండి రాష్ట్ర రాజధాని వరకు సమస్యలను అనునిత్యం ప్రజా ప్రతినిదులను, అధికారులను కలిసి విన్నవించడం వీలైనంత త్వరలో పరిష్కరించే విధంగా సంఘం కార్యాచరణ ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులుగా నా మీద నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిస్వార్థంతో పక్షపాతం లేకుండా గెస్ట్ లెక్చరర్స్ అందరికీ న్యాయం జరిగే విధంగా, గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన, ఉన్నత విద్య అందే విధంగా, ఉన్నత విద్య పరిరక్షణ కోసం ఐక్యమత్యంతో అందరి సహాయ సహకారాలతో కలిసి పని చేస్తూ సంఘం గౌరవ ప్రతిష్టలు పెంచుతానని ఈశ్వర్ లాల్ హామీ ఇచ్చారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేసి ఈశ్వర్ ను సత్కారించారు.

# టిఆర్ఎస్ లో చేరిన రావలకోల్ కాంగ్రెస్ బిజెపి నేతలు

## సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు మంత్రి మల్లారెడ్డి



**మేడ్చల్,విశాలభారతి:** సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన సుమారు 20 మంది నాయకులు కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లా రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారధ్యంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మేము చేసిన అభివృద్ధికి ఫలితంగా రాబోయే ఎన్నికల్లో పోటికూడా బిఆర్ఎస్ పార్టీకి ఉండదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపి నాయకులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల వైస్ ఎంపీపీ వెంకటేశం, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజమల్లారెడ్డి, మామిండ్ల వెంకటేశం, ఆనంద్, సత్యనారాయణ, బందెల చంద్రయ్య, బాబు, లడ్డు, నరసింహ, యాదగిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్

## స్వచ్ఛత హి సేవ 2023 కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ త్రిల్లేశ్వర్

**మేడ్చల్ ,విశాలభారతి:** స్వచ్ఛత హి సేవ 2023 స్వచ్ఛత లీగ్ ఐఎస్ ఎల్ 2.0 లో భాగంగా మేడ్చల్ పురపాలక సంఘ పరిధిలోని 14,15 వార్డులలో మునిసిపల్ కమిషనర్ టిఎస్వివెన్ త్రిల్లేశ్వర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ త్రిల్లేశ్వర్ స్థానిక ప్రజలతో "స్వచ్ఛ భారత్ ఆరోగ్య భారత్" ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మన ఇంటిని ఇంటి పరిసరాలను ఏవిదంగా పరిశుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా మేడ్చల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి భాద్యతని అన్నారు. రోడ్ల పై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని, ఇంట్లో పోగయ్యే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగ వేరు చేసి , డోర్ టూ డోర్ చెత్త సేకరించే మునిసిపల్ వాహనాలకు చెత్తను అందించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తే వ్యాధులకు దూరంగా ఉండవచ్చని సూచించారు. అనంతరం మునిసిపల్ ఆర్పిలు ముగ్గుల ద్వారా స్వచ్ఛత యొక్క ఆవశ్యకత ను ప్రజలకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, జంగ హరికృష్ణ యాదవ్, మునిసిపల్ ఇంచార్జ్ ఆర్ ఓ రాంచందర్, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విహారిక కాలనీలోగణపయ్యకు ఘనంగా పూజలు

## పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి. కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి.

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మన 25వ డివిజన్ విహారిక కాలనీ అశోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి ఏడవ రోజు పూజ స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి. కుటుంబ సభ్యులు గణనాధుని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు..పూజ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి. బండారి రవిందర్ గారు విచ్చేసి పూజలో పాల్గొన్నారు.అనంతరం కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. ఈ పూజ కార్యక్రమంలో విహారిక కాలనీ కుటుంబ సభ్యులు,25వ డివిజన్ కాలనీ వాసులు,పెద్దలు,మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాధాలు స్వీకరించారు.



# హనుమాన్ మోటార్స్ మల్టీ బైక్ షోరూంను ప్రారంభించిన మంత్రి

**శామీర్ పేట్,విశాలభారతి:** శామీర్పేట్ మండల పరిధిలోని మజీద్ పూర్ చౌరస్తాలో హనుమాన్ మోటార్స్ మల్టి బైక్ షోరూంను కొబ్బరికాయ కొట్టి కార్మిక శాఖమంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్లు సరసం మోహన్ రెడ్డి, గురక కుమార్ యాదవ్, చందుపట్ల విష్ణు వర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు విలాసాగరం సుదర్శన్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# భద్రారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ తుడుం గణేష్

**మేడ్చల్,విశాలభారతి:** మల్లారెడ్డి హెల్త్ సిటి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చామకూర భద్రా రెడ్డి పుట్టినరోజు సంధర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ భద్రా రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కొంపల్లి లోని మామిడి తోటలో నిర్వహించిన భద్రా రెడ్డి పుట్టినరోజు వేడుకలకు మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు నుండి కౌన్సిలర్ తుడుం గణేష్ అధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లి శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎప్పుడు సేవ చేయాలనే ఉద్దేశంతో హెల్త్ క్యాంప్ లు నిర్వహిస్తూ వారి బాగు కోసం నిరంతరం కృషి చేసే గొప్ప నాయకుడు భద్రా రెడ్డి అని కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిగా తండ్రి అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజా సేవ చేసుకునే ఇలాంటీ నాయకుడిని ప్రజలు ఎప్పుడు గుండెల్లో పెట్టు కుంటారన్నారు. ఇలాంటి నాయకుడు మరిన్ని పుట్టిన రోజులు జరుపుకుంటూ మరింత ప్రజా సేవ చేసుకునేల ఆ భగవంతుడు దీవించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

## సర్పంచ్ సురేందర్ ముదిరాజ్



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామపంచాయతీ భవనం మొదటి అంతస్తు పనులను ఆదివారం ఉదయం శంకుస్థాపన పూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధికార ప్రతినిధి జీ.సురేందర్ ముదిరాజ్ పాలకవర్గం గ్రామ పెద్దల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మొదటి అంతస్తు పనులు పూర్తయితే గ్రామపంచాయతీ సమావేశాలకు అనుకూలంగా ఉండేందుకే ఈ భవనం పనులను చేపట్టడం జరిగిందన్నారు .

ఈ భవనానికి గ్రామపంచాయతీ నిధులు సుమారు 20 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని అన్నారు. గ్రామ అభివృద్ధి నా లక్ష్యమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు పాలకుర్తి సదానంద గౌడ్, గోమారం సుదర్శన్ రెడ్డి, సంధపురం శివకుమార్, చీర్ల గణేష్ యాదవ్, గువ్వ ప్రభాకర్ ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు కుర్మా గోపాల్ , గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ పాలకుర్తి నరసింహ గౌడ్ , అప్పమ్మగారి రామ్ రెడ్డి , కోరని భగవాన్ దాస్ ,మేడ్చల్ జిల్లా ఓబీసీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్ ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# దాసరి ముత్యాలు అంతిమయాత్రలో పాడమోసిన మంత్రి మల్లారెడ్డి

**శామీర్పేట్,విశాలభారతి:** శామీర్పేట్ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ దాసరి ముత్యాలు అకాలమరణం చెందారు. విషయం తెలుసుకున్న మంత్రి మల్లారెడ్డి అయన అంతిమ యాత్రలో పాల్గొని కుటుంబానికి ధైర్యం చెప్పారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక

vishalabharathi
Telugu Daily

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com








# మోడల్ మున్సిపాలిటీగా బొల్లారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 6 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.60 కోట్లతో బొల్లారం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి

**పటాన్ చెరు(బొల్లారం) విశాలభారతి**
60 కోట్ల రూపాయల నిధులతో బొల్లారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో ఆరు కోట్ల నాలుగు లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పరిపాలన వికేంద్రీకరణ చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ పటాన్ చెరు నియోజకవర్గంలో మూడు కొత్త మున్సిపాలిటీలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతి మున్సిపల్ అభివృద్ధికి నేటి వరకు 60 కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తూ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రతి కాలనీలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మిస్తూ మిషన్ భగీరథ మంచినీటి నల్ల కనెక్షన్లు అందిస్తున్నామని తెలిపారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు ఉపాధి నిమిత్తం జీవనం కొనసాగిస్తున్నారని, వారందరూ తెలంగాణ బిడ్డలేనని అన్నారు. నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణం కోసం నాలుగు కోట్ల రూపాయలు నిధులు కేటాయించినట్లు తెలిపారు.. త్వరితగతిన ఆధునిక వసతులతో కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ చంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు, కౌన్సిలర్ హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుల, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎర్రోళ్ల శ్రీనివాస్ ను మద్దతు కోరిన ఢిల్లీ పరమేష్

**అల్వాల్,విశాలభారతి:** మల్కాజిగిరి నియోజకవర్గంలో టికెట్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులకు ఇవ్వాలని అవకాశము ఇవ్వాలని ఎం.ఎస్.ఐ.డి.సి.చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ మద్దతు కోరుతూ ఆయనను ఢిల్లీ పరమేష్ కలిశారు. త్వరలోనే మంత్రి హరీష్ రావును, కేటీఆర్ కూడా కల్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యల్.ముత్యాలు మాదిగ,వి.ఎన్. రాజు,శరణగిరి, డి.రాజు,దయానంద రెడ్డి పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో గంజాయి కలకలం

- గంజాయి మత్తులో వినాయక లడ్డు చోరీ చేసిన యువకులు..
- వాట్సప్ స్టేటస్ ద్వారా గుర్తించిన స్థానికులు..
- పోలీసులకు అప్పగించిన కలనివాసులు..
- దొంగిలించిన లడ్డుతో యువకుడు.



**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గంజాయి కలకలం రేపింది. బాలాజి హిల్స్ లో గంజాయి మత్తులో ఆరుగురు యువకులు వినాయక లడ్డు దొంగలించారు.ఈ సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది, అంటు తరువాత వారు దొంగలించిన లడ్డుతో ఒకరు వీడియో దిగి తన స్టేటస్ లో పెట్టుకోవడం ద్వారా గుర్తించిన కాలనీ వాసులు నిందుతున్ని మేడిపల్లి పోలీసులకు అప్పగించారు. కేసునమోదు చేసి విచారణ చేస్తున్నామని సీఐ సైదులు తెలిపారు.





# వినాయక మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు,విశాలభారతి:** వినాయక నవరాత్రులను పురస్కరించుకొని పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్లతో పాటు అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా మండపాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులు నిర్వహించుకుని ప్రశాంత వాతావరణంలో నిమజ్జన వేడుకలు నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడలు అవసరమే

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడోత్సవాలు

**పటాన్ చెరువిశాలభారతి :** చదువుతో పాటు విద్యార్థులు క్రీడలపై దృష్టి సారిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా పటాన్ చెరు పట్టణంలో జరుగుతున్న సంగారెడ్డి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు శనివారం సాయంత్రం ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసంతో పాటు భవి




ష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడంలో ఉపయోగపడతాయని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలో ఏడాది పొడవునా వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో, యువకుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంఈఓ రాథోడ్, ఎస్.జి.ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి గౌసుద్దిన్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సర్కార్ రాకతో గ్రామాల దశ మారింది

- షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్.
- 1.41 కోట్లతో ఫరూఖ్ నగర్ మండలంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు



**షాద్ నగర్, విశాలభారతి:** తెలంగాణ సర్కార్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంతాల దశ మారిందని,ప్రతి పల్లె అభివృద్ధిలో పట్టణాన్ని తలపించేలా రూపుదిద్దుకుంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. షాద్ నగర్ ఫరూఖ్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో 30 లక్షలతో, వెంకట్రెడ్డి పల్లి గ్రామంలో 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణంకు శంకుస్థాపన, 32.50 లక్షలతో గిరాయిగుట్ట తండాలో, 58.50 లక్షలతో పులచర్ల కుంట తండాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభం చేశారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పల్లెలు ఆదర్శంగా మారుతున్నాయన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాలను సైతం పట్టణాలను తలపించేలా అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యువతరానిదే భవిష్యత్తు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బిఆర్ఎస్ లో చేరిన రుద్రారం శివాజీ యూత్ సభ్యులు



**పటాన్ చెరువిశాలభారతి :** ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన యువత బంగారు తెలంగాణ ఏర్పాటులో సైతం ముందుకు రావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు.

పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోని శివాజీ యూత్ కు సంబంధించిన 50 మంది యువకులు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యువకులందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు సాధించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. పార్టీలో చేరిన యువకులందరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, నాయికోటి నాగరాజు, అబ్బుగారి అరుణ్ గౌడ్, శివాజీ యువజన సంఘం సభ్యులు కృష్ణ, రవి చంద్ర, ఏ. మహేష్, పి. మహేష్, విజయ్ కుమార్, సాయికిరణ్, సాయి, తేజ, శివ, అరవింద్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# 'మన్ కీ బాత్' 105వ ఎపిసోడ్ వీక్షించిన గడీల శ్రీకాంత్ గౌడ్



**పటాన్ చెరు,విశాలభారతి:** బీజేపి ఓబీసీ మోర్చా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ మన్ కీ బాత్ 105వ ఎపిసోడ్ ను వీక్షించారు. పటాన్ చెరు చిట్కుల్ గ్రామ పరిధిలోని వడ్డేర కాలనీలో 117 బూత్ అధ్యక్షుడు దస్తగిరి నివాసంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ "మన్ కీ బాత్ " కార్యక్రమాన్ని మెదక్ పార్లమెంట్ విస్తారక్ రిషీజీతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దేవేందర్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మధుకర్ రెడ్డి, పటాన్ చెరు మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జోగు ధన్ రాజ్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు రాచమల్ల నరేందర్ గౌడ్, మండల బిజేవైయం ప్రధాన కార్యదర్శి దీపక్ గౌడ్, మండల బిజేవైయం ఉపాధ్యక్షుడు క్రాంతి, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుడి పూజలో ఎమ్మెల్యే గాంధీ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ఓంకార్ సేవ సమితి ఆధ్వర్యంలో మదినగూడ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పాల్గొని హాఫిజ్ పెట్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన మహా అన్నదాన కార్యాక్రమంలో భక్తులకు అన్న సమారాధన చేశారు. మియాపూర్ ఏసీపీ నారిసింగ్ రావు,సిఐ ప్రేమ కుమార్,మాదాపూర్ కార్పరేటర్ జగదీశ్వర్ గౌడ్, చందానగర్ కార్పరేటర్ మజుల రఘునాథ్ రెడ్డి,ఓంకార్ సేవ సమితి సభ్యులు,పెద్ద సంఖ్యలో భక్తులు, నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.





# కొనసాగుతున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు

**- గణనాథులకు 'కాట దంపతుల' ప్రత్యేక పూజలు**

**పటాన్ చెరువిశాలభారతి:** అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా, భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. జయలక్ష్మి నగర్ ఫేస్ 1,2,3,4, సృజనలక్ష్మి నగర్, భరత్ నగర్, ఎన్ఆర్ ఐ శ్రీనివాస్ నగర్, బసవవేశ్వర ఎనక్లేవ్, ఇక్రిసాట్ కాలనీ, ఐక్యత హోమ్స్, బీరంగూడ గ్రామం, సాయి రామ్ నగర్, మంజీర నగర్, సాయి రామ్ బృందావన్ కాలనీ, శుభం కాలనీలలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాతో కలిసి పాల్గొన్నారు. గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్ మున్నా, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీలు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు రవీందర్, రవి గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, విజయ్, భిక్షపతి, మల్లేష్, అప్పారావు, సిద్ధు, ఎల్లయ్య, సురేష్, క్రిష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

**జయలక్ష్మి నగర్ లో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు..**

అమీన్ పూర్ మండలం జయలక్ష్మి నగర్ కాలనీలో కె.ఎస్.జి యువ సేన సభ్యుడు సుజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మన్నె రవీందర్, కౌన్సిలర్ మున్నా, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీలు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, నాయకులు రవీందర్, రవి గౌడ్, ఈశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, విజయ్, భిక్షపతి, మల్లేష్, అప్పారావు, సిద్ధు, ఎల్లయ్య, సురేష్, క్రిష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను సన్మానించిన ఎస్ఐ వరప్రసాద్



**షాద్ నగర్, విశాలభారతి:**షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో జరిగిన హత్య కేసులో వరి చేనులో కుళ్లిపోయిన శవాన్ని వెలికితీసి పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బందిని కేశంపేట ఎస్ఐ బిఎస్ఎస్ వరప్రసాద్ ఆదివారం సన్మానించారు. మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో ఈనెల 19వ తేదీన 35 రోజుల క్రితం పాతి పెట్టిన శవాన్ని పంచాయతీ సిబ్బంది ధైర్యంగా వెలికి తీసి పోలీసు సిబ్బందికి సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బంది నర్సింలు, జంగయ్య, మల్లయ్యలను ఎస్ఐ బిఎస్ఎస్ వరప్రసాద్ నగదు పారితోషికంతో పాటు శాలువాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ శివకుమార్, రవి గ్రామ సర్పంచ్ పార్వతమ్మవెంకటయ్య, ఉపసర్పంచ్ ఖాజపాష, వార్డు సభ్యులు నిరంజన్, రాములు పాల్గొన్నారు.

# సేవా సప్తాహం కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం



**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా సేవ సప్తాహం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా అర్బన్ యువమోర్చా ప్రధాన కార్యదర్శి కైతాపురం జితేంద్ర ఆధ్వర్యంలో మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల్లో సేవా సప్తాహం కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెలంగాణ వ్యాప్తంగా రాష్ట్ర యువమోర్చా ఆధ్వర్యంలో ప్రతిదిన శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. బడుగు బలహీన వర్గాలను మహిళలు యువత కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా మోడీ కృషి చేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్తులో కూడా ప్రతి ఒక్కరికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసి వ్యాక్సిన్ కూడా ఉచితంగా అందించారన్నారు. రామన్న తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేసి తీరుతామని నిరంకుశ కేసీఆర్ పాలనను అంతమొందించి బిజెపి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, ముప్పా సత్యనారాయణ, కొరదాల నరేష్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చిరెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు ,గంగల రాధాకృష్ణ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ బిజెపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ,బీజేవైఎం చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ భరత్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు మదనాచారి,బీజేవైఎం జిల్లా కార్యాలయ కార్యదర్శి జితేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,ఆనంద్ కుమార్, మహేందర్,సత్యం,బాలు నాయక్,తదితరులు పాల్గొన్నారు.





# బొజ్జ గణపయ్య సేవలో బీజేపీ నేత అందెల శ్రీరాములు

**మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలో గణనాథులకు పూజలు**

**మహేశ్వరం, విశాల భారతి:** మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట కార్పొరేషన్ పరిధిలోని ఆయా కాలనీలలో వినాయక చవితి సందర్భంగా పలు గణేశ్‌మండపాలలో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గణనాథులను వేడుకున్నట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు అందెల శ్రీరాములు తో పాటుగా బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ ఎల్మేటి దేవేందర్ రెడ్డి, మీర్‌పేట్, బడంగ్పేట్



కార్పొరేషన్ ప్రెసిడెంట్ పెండ్యాల నరసింహ, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బాలాపూర్ వినాయకుడికి రాచకొండ సీపీ పూజలు

**శాంతి భద్రతల పక్కాగా పర్యవేక్షిస్తున్నామని వెల్లడి**

**మహేశ్వరం, విశాల భారతి:** గణేశ్ చతుర్థి సందర్భంగా ఆదివారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ బాలాపూర్ వినాయకుడిని సందర్శించారు. అనంతరం పోలీస్‌అధికారులతో మాట్లాడి శాంతి భద్రతల విషయంలో వారికి దిశా నిర్దేశం చేశారు. భక్తులకు భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండడానికి పోయిన ఏడాది కంటే ఈ యేడు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించామని, ఈ సారి మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో నిమ



జ్జనం ప్రశాంతంగా నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఆయన వెంట మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్, ఇతర పోలీస్‌ఉన్నతాధికారులు ఉన్నారు.

# టిఎస్పిఎస్సి బోర్డును రద్దు చేయాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు పాతురి సుధాకర్ రెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వ చేతగానితనానికి గ్రూప్-1 పరీక్ష రద్దు నిదర్శనం



**మేడ్చల్,విశాలభారతి:** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలను హై కోర్టు రద్దు చేయడం కెసిఆర్ ప్రభుత్వనీకి చెంప పెట్టు లాంటిదని తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడన నాటి నుండీ 9 సంవత్సరాలుగా కెసిఆర్ ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షలు రెండు పర్యాయాలు అక్రమాలకు తావిచ్చి నిర్వహించిన విధానాన్ని సాక్ష ఆధారలతో న్యాయ స్థానాల ముందు నిరూపితం కావడం వల్ల హై కోర్టు పరీక్షలను రద్దు చేయడం కెసిఆర్ ప్రభుత్వ అక్రమాలకు మరో నిదర్శనం. తల్లిదండ్రులు విద్యార్థులు యెన్నో వ్యయ ప్రయాసలకోర్చి చదివిన చదువులను నిర్వీర్యం చేసిన కెసిఆర్ బిఆరెస్ ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షలకు రెండు పర్యాయాలు విద్యార్థులు అహోరాత్రులు కష్ట పడి చదివిన చదువూను కెసిఆర్ ప్రభుత్వ తన తప్పుల కారణంగా నష్ట పోయిన పరీక్షలు రాసిన విద్యార్థులకు బేషరతుగా 2 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని బిజెపి రాష్ట్ర నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి కెసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# శిల్పారామం లో బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళ మేళ

**ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళా మేళకి రోజురోజుకు సందర్శకులు తాకిడి పెరుగుతోంది.మహిళల నుండి విశేష స్పందన వస్తోంది. మేళాలో భాగల్పూరి సారీస్, కేడి ఎంబ్రాయిడరీ చీరలు, మధుబని పెయింటింగ్ చీరలు, పెయింటింగ్ డ్రెస్ మెటీరియల్స్,ఖాదీ వస్త్రాలు, టికులి ఆర్ట్,ఫ్రేమ్స్,డిజైన్ కప్స్, చెక్క బొమ్మలు,మొదలైన చేనేత హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.అలాగే వారాంతపు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గురువర్యులు గిరీష్ చంద్ర,గిరీష్ దేవి శిష్య బృందం చే ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను



ఎంతగానో అలరించింది. అందులో భాగంగా పూర్వ రంగం,గజవదాన, సూర్యాష్టకం,బ్రహ్మాంజలి, నారాయణీయం,నటేశకౌతం, జతిస్వరం,దశావతారం, తిల్లాన,మంగళం మొదలైన అంశాలను ఆత్మిక,అక్షయ, తాన్విశ్రీ ,శాన్వి,లీనా,సహారా తదితర కళాకారులు ప్రదర్శించిన నృత్యంతో సందర్శకులను విశేషంగా కట్టుకున్నారు.



# అన్నపూర్ణ కాలనీలో ఘనంగా గణపయ్యకు పూజలు

**పాల్గొన్నా మంత్రి మల్లారెడ్డి కార్పొరేటర్ అనిత యాదగిరి.**

**బోడుప్పల్, విశాలభారతి:** బోడుప్పల్ నగరపాలక సంస్థ 13వ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలోని గణనాధుని సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి చామకూర మల్లారెడ్డి. అతిథులుగా సామల బుచ్చిరెడ్డి , పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి స్థానిక కార్పొరేటర్ దాన గళ్ళ అనిత యాదగిరి. 14వ డివిజన్ కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి. కలిసి పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్లు, నాయకులు, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కమిటీ సభ్యులు, బి రామకృష్ణ. అసోసియేషన్ సభ్యులు, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రారెడ్డికి కార్పొరేటర్ వీన్ రెడ్డి శుభాకాంక్షలు

**మేడిపల్లి,విశాలభారతి:** మల్లారెడ్డి హెల్త్ సిటీ డైరెక్టర్,మంత్రి మల్లారెడ్డి తనయుడు చామకూర భద్రారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ నవీన్ రెడ్డి భద్రారెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

